18వ వసంతంలోకి
# సూర్య
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
శుక్రవారం 17 జనవరి 2025 : పేజీలు 8

## బొప్పాయి తోటను పరిశీలించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్



రైల్వేకోడూరు మేజర్ న్యూస్:రైల్వే కోడూరు అడవి జంతువులు వలన నష్టపోయిన రైతుల బొప్పాయి తోటను స్వయంగా వెళ్లి పరిశీలించిన ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్,యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి, రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైతులందరికీ అండగా ఉంటామని యువనేత ముక్కా సాయివికాస్ రెడ్డి తెలిపారు. ఇది రైతుల ప్రభుత్వం రైతులను ఆదుకుంటామని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తెలిపారు. ఈరోజు చిట్వేల్ మండలం మైపల్లిపల్లి పంచాయతీ ఎం రాచపల్లి మిగతా 2లో

## రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి

-ప్రతి మండల కార్యాలయంలో ఈ-ఆఫీస్ ప్రారంభం కావాలి

-పల్లె పండుగ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

-అదనపు నిధుల మంజూరుకు ప్రభుత్వం చర్యలు

-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్

జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యతగా వందశాతం నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ నుండి పిజిఆర్ఎస్, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారం, ఫ్రీ హోల్డ్ భూముల పరిశీలన, ప్రభుత్వ భూముల గుర్తింపు, పల్లె పండుగ పనుల ప్రగతి తదితర అంశాలలో డివిజన్ మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్, రెవెన్యూ సదస్సులలో ప్రజల నుండి అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో తప్పనిసరి విచారణ చేయాలన్నారు. కనీసం రోజుకు ఐదు దరఖాస్తులను నాణ్యతగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల వారీగా అందిన దరఖాస్తులు, పరిష్కారం చేసినవి, ఇంకను పరిష్కరించాల్సినవి, పెండింగ్ ఉండడానికి గల కారణాలపై తాసిల్దార్లు, సబ్ కలెక్టర్లు మరియు ఆర్డీవో లను వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు జారీ చేశారు. అలాగే రీ సర్వేకు సంబంధించి మండలంలో మిగతా 2లో







## జాతీయ రహదారులపై మరణ మృదంగం..

◆ సంక్రాంతి లోపు రోడ్ల మరమ్మతులని చేసిన హంగామా ఎక్కడ?

◆ మరిన్ని ప్రాణాలు పోవాలో? ◆ ముఖ్యమంత్రి ప్రకటన తుస్సేనా?

◆ రోడ్డు బాగు లేకపోతే ఎమ్మెల్యేలు బాధ్యులు అన్నారు,,

◆ మరి ఎక్కడ గుంతలు అక్కడే!

సంక్రాంతిలోపు రోడ్లుపై గుంతలు కనిపిస్తే ఎమ్మెల్యేలను బాధ్యులను చేస్తా అని ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. మరి సంక్రాంతి పండగ అయిపోవడం జరిగింది. ఈ పండగ సమయంలో సొంత ఊర్లకు వెళ్లి పండగ జరుపుకోవాలన్న వారు చాలామంది గుంతలమయం, దారుణంగా తయారైన రోడ్ల వల్ల ప్రాణాలు కోల్పోవడం జరిగింది. మరి ఇంకా ఎన్ని ప్రాణాలు పోతే కడప చెన్నై జాతీయ రహదారికి మరమ్మత్తులు చేస్తారో అర్థం కాని పరిస్థితి తయారయింది. ఇటీవల కాలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు దారుణంగా తయారైన జాతీయ రహదారి కారణం. మరి ముఖ్యమంత్రి ప్రకటనే తుస్సు అయిందని, రోడ్లు దారుణంగా తయారై అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు చనిపోతున్న పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు కడప చెన్నై జాతీయ రహదారిపై మరణ మృదంగం తాండవిస్తుందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. వివరాలు 2లో

## సోమశిల వెనుక జలాలను చెరువులోకి మళ్లింపు

ఒంటిమిట్ట, మేజర్ న్యూస్: శ్రీరామ ఎత్తిపోతల పథకం పైపులైను నీటి ఒరవడికి తట్టుకోలేక గత కొద్ది కాలంగా పగిలిపోవడం జరిగింది. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు పగిలిపోయిన పైపులైను మరమ్మత్తులు చేశారు. గురువారం సోమశిల వెనుక జలాలను రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి. జగన్మోహన్ రాజు ఎట్టకేలకు బటన్ నొక్కి పైపుల ద్వారా ఒంటిమిట్ట చెరువులోకి మళ్ళించడం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ ఇంచార్జి మాట్లాడుతూ ఒంటిమిట్ట మండల రైతన్నలు పాడిపంటలతో సుభిక్షంగా ఉండేందుకు అదేవిధంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామిని దర్శించేందుకు వస్తున్న భక్తులకు మిగతా 2లో





ముఖ్యమంత్రిని కలిసిన టిడిపి నాయకులు పంత గాని

వివరాలు 4లో



ముగిసిన గుండు గంగమ్మ తల్లి జాతర

వివరాలు 2లో

## బద్వేల్‌లో క్షుద్ర పూజల కలకలం..!

-భయాందోళనలో కాలనీవాసులు.

-ఎవరు చేశారు గుర్తించాలని వేడుకుంటున్న ప్రజలు...

-సోషల్ మీడియా కోసం ఆగుతాయడు ఆకుతాయులు చేసిన పనేనా..

బద్వేల్ మేజర్ న్యూస్: బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఐలమ్మ కాలనీలో నాలుగు రోడ్ల సరిహద్దులు నందు గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేశారంటు కాలనీవాసులు ఆందోళన గురయ్యారు. కాలనీవాసులు సంక్రాంతి పండుగఉత్సవాలను అత్యంత వైభవంగా మిగతా 2లో



## బుల్లెట్ల మోతలతో దడుచుకుంటున్న ప్రజలు

**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో బుల్లెట్ల మోత రోజు రోజుకు విపరీతంగా పెరిగిపోతుందని పట్టణంలో ఉన్న ప్రజలు కాలేజీకి వెళుతున్న విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆర్ఎస్ రోడ్డు నందు కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు వెళ్లాలంటేనే పలు రకాల బుల్లెట్లుమోతలు వినలేక భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎన్నో సందర్భాలలో ఇవి గుండెదడను కల్పిస్తున్నాయని, వీటిని ఎవరు ఆపు చేయలేరా అంటూ భారీగా పట్టణంలో విమర్శలు ఉన్నాయి. సినిమా హీరోల సినిమాలు రిలీజ్ అయితే మధ్యాహ్నం నుండి రాత్రి 11గంటల వరకు ఆ మోత భయానక వాతావరణన్ని సృష్టిస్తుందని స్థానికులు బోరున విలపిస్తున్నారు. ఎన్నో రకాలుగా శబ్దాలు రావడంతో పాదాచారులకు, కాలేజీ, విద్యార్థినీ ,విద్యార్థులకు పలు రకాలుగా సమస్యలు తోడవుతున్నాయి, దీనిపై స్థానిక పోలీసులు గట్టి చర్య తీసుకొని శబ్దాలును అరికట్టాలని విద్యార్థునులు స్థానికులు కోరుతున్నారు.

## ముగిసిన గుండు గంగమ్మ తల్లి జాతర




**రామాపురం మేజర్ న్యూస్:** మండలంలోని గోపగుడిపల్లి కస్పాలో వెలసిన శ్రీ గుండు గంగమ్మ తల్లి జాతర గురువారంతో ముగిసింది. ఈ జాతర మంగళ. బుధ. గురువారం తో జాతర ముగిసింది. రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం ఆలయం కు వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఆలయ పూజారి పందిళ్లపల్లి బలరామయ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్ధ ప్రసాదాలు అందించారు. బుధవారం రాత్రి గ్రామంలోని ఏడు చాందిని బండ్లు ఆలయం చుట్టూ తిప్పారు. జాతరలో చాందిని బండ్లు తిరిగేటప్పుడు కోలాటాలు చెక్కభజనలు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి మొక్కుబడులుఉన్నవారు మొక్కులు తీర్చుకున్నారు. జాతర సందర్భంగా ఆలయ పూజారి పందిళ్ళపల్లి బలరామయ్య జాతరకు వచ్చిన భక్తులకు ఉచితంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ ముంగర సరోజమ్మ. ఎక్స్ సర్పంచ్ ముంగర సుబ్బయ్య. ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పగడాల లక్ష్మీపతి స్వామిని కలసిన సమరసత ఫౌండేషన్ సభ్యులు



**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్:** మండలంలోని బీరంగి పంచాయతీ,గూగూటి కోనలో వెలసిన బండెన్న స్వామి ఆలయ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పగడాల లక్ష్మీపతి స్వామిని గురువారం సమరసత ఫౌండేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఫిబ్రవరి మాసంలో జరగబోయే ధర్మనిధి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి స్వామివారి ఆశీస్సులు తీసుకొని గూగూటికోనలోని బండెన్న స్వామి ఆలయం దేవదేవతలు విగ్రహాలు చక్కగా తీర్చిదిద్దారని ప్రత్యేకంగా అభినందించారు.ఇందులో భాగంగా ఫౌండేషన్ సభ్యులు ఆలయ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పగడాల లక్ష్మీపతి స్వామికి డైరీని ప్రదానం చేయడం జరిగింది.అదేవిధంగా ధర్మనిధి సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని లక్ష్మీపతి స్వామి పిలుపునిచ్చారు.

## బొప్పాయి తోటను పరిశీలించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్

**(మొదటి పేజీ తరువాయి)**గ్రామంలోనీ వెలిగేల్లా ఈశ్వరాజు పొలంలోని 5800 బొప్పాయి పిల్ల మొక్కలను,అలానే సుక్కరాజు పెంచల్ రాజు, ఉమ్మలారాజు చాముండేశ్వరి మరియు పక్కన పొలాలో 15,000 బొప్పాయి చెట్ల పిల్ల మొక్కలను అడవి జంతువులు తినడం వలన రైతులు చాలా వరకు నష్ట పోవడం జరిగింది ,అనంతరం రైతుల పంట పొలాల దగ్గరికి వెళ్లి మొక్కలను పరిశీలించి,రైతులను పరామర్శించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పంట నష్టపరిహారం కోసం కృషిచేసి వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించిన లిప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ & రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి తనయుడు యువనేత ముక్కా సాయివికాస్ రెడ్డి,ఈ కార్యక్రమంలో వివిధశాఖ అధికారులు,ఎన్డీఏ కూటమి నాయకులు. గ్రామ ప్రజలు. పాల్గొన్నారు.

## సోమశిల వెనుక జలాలను చెరువులోకి మళ్లింపు

**(మొదటి పేజీ తరువాయి)**ఒంటిమిట్ట ప్రాంతంలో ఆహ్లాదకరంగా ఉండేందుకు గత తెలుగుదేశం ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 45 కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా కోటపాడు నుండి జనరేటర్ల సహాయంతో పైపుల ద్వారా సోమశిల నీటిని ఒంటిమిట్ట చెరువులోకి మళ్లించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి విజయం సాధించారని కానీ ఆ నీటి వరవడికి తట్టుకోలేక పైపులైన్ పదేపదే పగిలిపోతూ ఉండడంతో మండల ప్రజల రైతన్నల మనసుల్లో ఆశలు నీరుగారిపోతున్నాయని బాధాకర అంశం అన్నారు. సోమశిల బ్యాక్ వాటర్ సమృద్ధిగా ఉన్నప్పటికీ ఒంటిమిట్ట చెరువులోకి నీటిని మళ్లించేందుకు సాంకేతిక లోపాల వల్ల వాతావరణం సహకరించడం లేదని శ్రీ కోదండరామస్వామి ఆశీస్సులతో పగిలిపోయిన పైపులైను సంబంధిత అధికారుల సహాయంతో మరల బాగు చేశామని నీటిని వదలడం జరిగిందని ఈసారి తప్పకుండా కోదండరామస్వామి ఆశీస్సులతో పైపులైనుకు ఎటువంటి ఇబ్బంది ఉండదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట చెరువు చైర్మన్ పాటూరు. గంగిరెడ్డి, రేవెళ్ల. బాల మునయ్య, కుమారి .శివరెడ్డి తదితరులు ఉన్నారు.

## బద్వేల్‌లో క్షుద్ర పూజల కలకలం..!

**(మొదటి పేజీ తరువాయి)**పిల్లాపాపలతో ఆనందోత్సవాల నడుమ వైభవంగా నిర్వహించుకున్నారు. పండగ ముగిసిన మరుసటి దినమున నాలుగురోడ్ల కూడలిలో ముగ్గువేసి వాటిమధ్యలో నిమ్మకాయలు పసుపు కుంకుమ భయాందోళన గురి చేసే విధంగా ఏర్పాటు ఆ ప్రదేశంలో ముగ్గురు వేసిన దృశ్యాలను బట్టి స్థానికులుపైనా లేక గ్రామ కాలనీవాసులపై ఎవరైనా క్షుద్ర పూజలు చేశారంటూ సోషల్ మీడియాలో హల్చల్ కావడంతో పట్టణవాసులందరూ ఒకసారి గాభయాందోళన గురయ్యారు. గతంలో పట్టణ పరిసర ప్రాంతాలలో గతంలో ఇలాంటి పనులు చేసిన దాఖలాలు లేవని గిట్టనివారి కోసం చేశారు లేక సోషల్ మీడియాలో హలచల్ చేసేందుకు ఇలాంటి వికృత చేష్టలు చేసారని పలువురు స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇలాంటి చూసి భయపడొద్దు కేవలం ఆకతాయిలు మాత్రమే వేసిన ముగ్గులా ఉంది ఇది ముగ్గుల పోటీలో ముగ్గులను చూసి తను కూడా వేస్తే ఎలా ఉంటుందో అని ఆలోచనతో వేసిన ముగ్గుల ఉంది ఇటువంటి వాటికి భయభ్రాంతులకు గురికాకూడదు అని పలువురుకోరుకుంటున్నారు ప్రస్తుతం హైటెక్ పరిపాలనలో కూడా ఇంకా మూఢనమ్మకాలపై దృష్టి ఉన్నదా లేదా ఆకతాయిలు పరీక్షించారేమో అని కొందరు స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు. ఏదైనాప్పటికీ ఇలా కాలనీకి సంబంధించిన నాలుగు రోడ్ల కూడలలిలో భయాందోళన గురి చేసే విధంగా ముగ్గులు వేయడం పట్ల మహిళలు పురుషులు ఆ రోడ్డున వెళ్లాలంటే ప్రాణం బిక్కుబిక్కుగా ఉంటుందని ఎవరైనా పొరపాటున తెలిసి తెలియక ఆ ముగ్గులుదాటిన యేడల దాటిన వారికి ఏమైనా ప్రాణ నష్టంవాటిల్లుతుందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ దృశ్యాలను చూసినవారు కాలనీవాసులు ఆందోళన గురి చేసేందుకు ఆశావాదులు మీ కాలనీకి ఎవరో క్షుద్ర పూజలు చేశారని మరల మీరు పూజలు చేయించుకోకుంటే ఏమైనా అరిష్టం కలుగుతుంద ని వారిని తీవ్ర భయాందోళనకు గురి చేయడంతో కానీ నివాసులకు దిక్కుతోచని అర్థం కాని పరిస్థితి ఏర్పడింది.ఇది నిజంగా ఒక వ్యక్తిపై చేతబడి చేశారా లేదా ఆకతాయిలు పిచ్చి ముగ్గులు వేసి ఆందోళన గురి చేసిన వారిని పోలీస్ అధికారులుగుర్తించి మరల ఇలాంటి పనులు పునరావృతం కాకుండా వారిపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో క్షుద్ర పూజలు జరిగాయో లేదో లేక ఆకుతాయుల పనా అని అర్థం కాక వెంటనే ఈ విషయంపై పోలీస్ అధికారులు స్థానికులు ఫిర్యాదు చేశారు.విషయం తెలుసుకున్న వెంటనే పోలీస్ అధికారులు ముగ్గులు వేసిన ప్రదేశాన్ని పరిశీలించి కాలనీవాసులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని పోలీసులు భరోసా ఇచ్చినట్లు ఈ విషయంపై విచారణ చేపట్టినట్లు విశ్వసనీయ సమాచారం.

## రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి

**(మొదటి పేజీ తరువాయి)**ఎన్ని గ్రామాలు ఉన్నాయి, ఎన్ని జాయింట్ ఎల్పీఎంలు ఉన్నాయి, రెవెన్యూ సదస్సుల్లో అందిన జాయింట్ ఎల్పీఎం లు ఎన్ని తదితరాలలో వివరాలను అడిగి తెలుసుకుని వాటిని పిజిఆర్ఎస్ లో వెంటనే ఆన్లైన్ చేసి, సర్వీస్ రిక్వెస్ట్ జనరేట్ చేసి నాణ్యతగా పరిష్కరించాలని సూచించారు. ఈ నెల 20 నుంచి ప్రతి మండల కార్యాలయం నుంచి ఈ ఆఫీసులోనే జిల్లా కేంద్రానికి ఫైల్స్ పంపాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు తగిన విధంగా ప్రతి మండల కార్యాలయంలో ఈ ఆఫీస్ పై తాసిల్దార్, సంబంధిత సిబ్బంది వెంటనే శిక్షణ పొందాలని తెలిపారు. ఈ ఆఫీస్ ఈమెయిల్ ఐడి లు క్రియేట్ చేసుకోవాలన్నారు. అందులో ఫైల్స్ ఎలా క్రియేట్ చేయాలి ఎలా అప్లోడ్ చేయాలి, ఏ విధంగా ఫైల్స్ పంపాలన్న విషయంలో శిక్షణ ద్వారా పూర్తిస్థాయి అవగాహన పొందాలని సూచించారు. పల్లె పండుగకు సంబంధించిన పనులన్నింటినీ ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. ఎక్కడైనా ఇంకను ప్రారంభం కాని పనులు ఉన్నాయా అని ఆరా తీసి కారణాలు అడిగి తెలుసుకుని తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు. పనుల పూర్తికి అవసరమైన చోట ఉపాధి హామీ ద్వారా అదనంగా నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఈ మేరకు త్వరలో అదనపు నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. పనులన్నింటినీ నాణ్యతగా పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా సిసి రోడ్లు, గోకులాలు, కాలువలు తదితర మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీసీ లో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నైదియాదేవి, డ్వామా పీడీ వెంకటరత్నం, పిఆర్ ఎస్ఈ దయాకర్ రెడ్డి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి లక్ష్మీపతి, తాసిల్దారులు, ఎంపీడీవోలు, మండల స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై మరణ మృదంగం..

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** జాతీయ రహదారుల్లో అత్యంత రద్దీగా, ప్రమాదకరంగా ఉన్న రహదారి ఏది అంటే టక్కున గుర్తొచ్చేది కడప చెన్నై జాతీయ రహదారి. కలియుగ వైకుంఠం వెంకటేశ్వర స్వామి సన్నిధికి వివిధ రాష్ట్రాల నుండి వేల సంఖ్యలో వాహనాలలో లక్షలాదిమంది ప్రతి రోజు తరలిరావడం, చెన్నై లాంటి మహానగరాలకు ఈ మార్గమే ఆధారం అవడం, ఏపీ ఎండిసి నుండి వెలువడే ఖనిజం తరలించేందుకు రోజు వందలాది వాహనాలు ఈ మార్గంలోనే తిరుగుతుండడం తో నిత్యం ప్రత్యక్ష నరకాన్ని వాహనదారులు చూడాలంటే ఈ మార్గంలో వెళ్లాల్సిందే. అయితే కనీసం రోడ్ అయినా బాగుందా అనుకుంటే ఈ రహదారిలో ప్రయాణం చేస్తే భవిష్యత్తుపై భరోసా వదిలేసుకోవాల్సిందే. కొత్త వారైతే మాత్రం కచ్చితంగా ప్రమాదం బారిన పడాల్సిందే. అంత దారుణంగా తయారైన కడప చెన్నై జాతీయ రహదారిని అధికారులు కానీ నాయకులు గానీ పట్టించుకోవడం మానేశారని విమర్శలు జోరుగా వినిపిస్తుంది. ఎందుకంటే ఇటీవల కాలంలో ఈ రహదారిలో జరుగుతున్న ప్రమాదాలు, అభం శుభం తెలియని వారు మరణిస్తున్న సంఘటనలు ప్రతిరోజు చోటు చేసుకుంటూ ఉండడంతో కడప నుండి రేణిగుంటకు వెళ్లే రహదారిలో ఏదో ఒక ప్రాంతంలో ప్రమాదం సంభవించడం, అధికారులు నాయకుల నిర్లక్ష్యానికి అమాయకులైన ప్రజల ప్రాణాలు కోల్పోతుండడం బాధాకరం. ఎంతో రద్దీగా ఉండే ఈ రహదారిని విస్తరించే ఆలోచనలో ప్రభుత్వాలు ఉన్నా అది ఎప్పటికీ పూర్తవుతుందో తెలియదు. అంతవరకైనా పెద్దపెద్ద గోతులతో, ప్రమాదకరమైన మలుపులతో నరకానికి రహదారిగా మారిన కడప చెన్నై జాతీయ రహదారికి మరమ్మత్తులు చేస్తే కనీసం కొన్ని ప్రాణాలైనా నిలబెట్టిన వారవుతారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ముఖ్యమంత్రి ప్రకటన తుస్సేనా?**

సంక్రాంతికి ఇంటికి వచ్చేవారికి గుంతలమైన రోడ్లు కనిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని, సదరు ఎమ్మెల్యే ను బాధ్యులను చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన చేశారు. అయితే కడప చెన్నై జాతీయ రహదారిని చూస్తే మాత్రం మరి ఈ ప్రకటన తుస్సే అని , ముఖ్యమంత్రి ప్రకటన అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని స్పష్టంగా అర్థం అవుతుంది. డిసెంబర్ జనవరి నెలలో కడప చెన్నై జాతీయ రహదారికి సంబంధించి జరిగిన ప్రమాదాలను చూస్తే ఇది రహదారా నరకానికి ధారా అని అనిపించక మానదు. చిన్న చిన్న చిన్నారులు ప్రమాదాలలో మరణించడం, కుటుంబాలకు కుటుంబాలు కోల్పోవడం, అనేకమంది వికలాంగుల అవ్వడం, అభం శుభం తెలియని చిన్నారులు అనాథలు అవ్వడం కేవలం నాసిరకం రోడ్ల వల్లే. నేషనల్ హైవే కి సంబంధించి అధికారులు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను పట్టించుకోరు, కనీసం రోడ్లపై గోతులను కూడా సరి చేయరు, ప్రమాదకరమైన మలుపులపై ఎటువంటి దృష్టి సారించరు. కేవలం ఉత్సవ విగ్రహాలుల తమకు తోచినప్పుడు పనులు చేస్తామన్న రీతిలో వ్యవహరిస్తున్న తీరు అనేకమంది ప్రాణాలపైకి తెస్తుంది. మరి ఇప్పటికైనా నాయకులు అధికారులు కళ్ళు తెరిచి మరిన్ని ప్రాణాలు పోకుండా రహదారులను మరమ్మతులు చేస్తారో లేక పోయేవి మన ప్రాణాలు కాదు కదా అని నిమ్మకి నీరెత్తినట్లు వ్యవహరిస్తారో వేచి చూడాలి.

# మదనపల్లె క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలి

– శ్రీరామ్ చినబాబు,కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆకాంక్ష




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** క్రీడల్లో ప్రతిభ చూపితే జాతీయ స్థాయిలో రాణించొచ్చని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చిన్నబాబు సూచించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గత మూడు రోజులగా మండలంలోని చిప్పిలి నందు వాలీబాల్ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నారు.గురువారం తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు,రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యాలగిరి దొరస్వామి నాయుడు ,కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతిలు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. క్రీడాకారుల ఆహ్వానం మేరకు హాజరైన వారికి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు.శాలువా కప్పి గజమాలతో సత్కరించారు.గ్రౌండ్ నందు వాలీబాల్ ఆడి ఆటను ప్రారంభించారు.కొంతసేపు ఆటను తిలకించి క్రీడాకారులను ప్రోత్సహించారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో భవిష్యత్తులో బారీస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు.యువతను ప్రోత్సహిస్తామన్నారు.షాప్ చైర్మన్ రవి నాయుడు దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లడం జరిగింద ్నారు. ఓటమి చెందిన చిప్పిలి అట్టాకర్స్ క్రీడాకారులు మరో మ్యాచులో గెలుపొందాలని సూచించారు.ఆటలో గెలుపు ఓటములు సహజమన్నారు.క్రీడాస్ఫూర్తితో ఆడాలన్నారు..గ్రామీణస్థాయి నుండి రాణిస్తే భవిష్యత్తులో జాతీయ స్థాయికి ఆడవచ్చు అన్నారు.ఫైనల్ మ్యాచ్లో గెలుపొందిన హనుమాన్ జట్టుకు అభినందనలు తెలిపారు.మెమెంటోతోపాటు 25 వేల నగదును అందజేశారు. ఓడిన జట్టుకు 15 వేల ద్వితీయ బహుమతిని అందజేశారు. నిర్వాహకులు,అంపైర్లకు,మెమెంటో అందజేసి అభినందించారు.వీరి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యలగిరి దొర స్వామి నాయుడు,మోడెమ్ శివకుమార్,మహబూబ్ ఖాన్,పసుపులేటి శశి కుమార్,మహమ్మద్ రఫీ, చిరు,నిర్వాహకులు శ్రీనాథ్ రెడ్డి,బయ్యారెడ్డి,అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాలతో సిటిఎం పంచాయతీ -2లో విచారణ

– రికార్డులు స్వాధీనం చేసుకున్న డిఎల్పీఓ – రెండు రోజుల్లో జిల్లా కలెక్టరుకు నివేదిక



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె మండలం, సిటియం పంచాయతీ -2లో నిధులు దుర్వినియోగం అయ్యాయన్న ఆరోపణలపై ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాల మేరకు గురువారం సిటిఎం పంచాయతీ -2లో డిఎల్పిఓ నాగరాజు విచారణ చేపట్టారు.సిటియం పంచాయతీ–2లో 2021 నుంచి 2024 వరకు పంచాయితీకి వచ్చిన రాష్ట్ర నిధులు,కేంద్ర నిధులు,జనరల్ నిధులకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని స్థానికంగా ఉన్న ఉత్తన్న,గంగరాజు, సుబ్రహ్మణ్యం శాస్త్రిలు రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్(ఆర్టీఐ) కింద దరఖాస్తు చేసుకున్నారు.అయితే ఇందుకు సంబంధించిన వివరాలు వారికి పంచాయతీ సెక్రెటరీ ఇవ్వకపోవడంతో నిధులు దుర్వినియోగం కావడంతోనే సమాచారం ఇవ్వలేదన్న అనుమానంతో నేరుగా రాజధాని అమరావతికి వెళ్లి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లను కలిసి సిటిఎం పంచాయతీ–2కు వచ్చిన నిధులు దుర్వినియోగం అయ్యాయని,దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని అర్జీ ఇచ్చారు.స్పందించిన మంత్రులు అక్కడ జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలని ప్రిన్సిపల్ సెక్రటరీకి సిఫారసు చేశారు.ఈ మేరకు నిధుల దుర్వినియోగం,ఇతరత్రా వివరాలపై విచారించి సమగ్ర నివేదిక ఇవ్వాలని ప్రిన్సిపల్ సెక్రటరీ జిల్లా కలెక్టరుకు ఆదేశాలు ఇచ్చారు.దీంతో అధికార యంత్రాంగంపరుగులుపెట్టింది.సిటియం పంచాయతీ -2లో విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ డిఎల్పీ నాగరాజుకు ఆదేశాలివ్వడంతో ఈఓఆర్డీ అబ్దుల్ షుకూర్ తో కలిసి సిటియం పంచాయతీ – 2 సచివాలయానికి చేరుకొని విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా డిఎల్పిఓ నాగరాజు విలేకరులతో మాట్లాడుతూ గతంలో సెక్రటరీలుగా పనిచేసిన మనోహర్,వెంకటేశ్వర్లు,ప్రస్తుత సెక్రటరీ భాను ప్రసాదులు సమావేశాలు నిర్వహిం చలేదని,మినిట్స్ రాయలేదని,ఆదాయ వ్యయాలకు సంబంధించి ఎలాంటి జమా ఖర్చులు రాయలేదని పిటీషనర్లు ఇచ్చిన అర్జీ మేరకు దాంతో పాటు 2021 నుంచి 2024 వరకు పంచాయతీకి వచ్చిన నిధులు దుర్వినియోగం అయ్యాయని దరఖాస్తు చేయడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ కు వచ్చామన్నారు.పంచాయితీ ఏర్పాటైన మూడేళ్ల కాలానికి సంబంధించి పూర్తి రికార్డులను స్వాధీనం చేసుకున్నామని,వాటన్నిటిని పరిశీలించి రెండు రోజుల్లో పూర్తినివేదికను కలెక్టరుకు అందజేస్తామన్నారు.

# పీలేరు అవినీతి సర్పంచ్‌పై కేసు నమోదు చేయాలి

– సిపిఐ నాయకుడు వెంకటేష్

**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు పంచాయతీ సర్పంచ్ డాక్టర్ హబీబ్ భాషను ఇంచార్జ్ సర్పంచ్‌గా ఉన్న షేక్ జీనత్ షఫీనీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని పీలేరు నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి పి ఎల్ వెంకటేష్ గురువారం తెలిపారు. గత నాలుగు సంవత్సరాల పాలనలో వీరిద్దరూ దాదాపు ఒక కోటి 50 లక్షలు రూపాయలు దిగమింగి అవినీతికి పాల్పడ్డారని 1952 నుండి 2020 వరకు 12 మందిసర్పంచులుగాఉన్నారనివారుఎవరు పంచాయతీ నిధులను దిగమింగలేదని నీతి నిజాయితీగా పరిపాలన చేశారని ఇద్దరూ మైనార్టీల సర్పంచుల వల్ల మైనార్టీల మనోభావాలు దెబ్బతీశారని దీనితో పాటు ముగ్గురు అధికారులు సస్పెండ్ అయ్యారని వారి కుటుంబాలు వీధిన పడ్డాయని సర్పంచ్ ఇద్దరికీ కోట్ల విలువచేసే ఆస్తులు ఉన్నాయని రెవెన్యూ రికవరీ కింద కేసు నమోదు చేసి డబ్బు వసూలు చేయాలని టియల్ వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు.

# గూడూరు సుబ్బరామరాజు పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లి:బొమ్మవరం గ్రామం నందు ఎంపీపీ గౌరీశంకర్ రాజు బాబాయ్ గూడూరు సుబ్బరామరాజు గుండె పోటుతో ఆకస్మాతుగా మృతిచెందగా ఈరోజు మధ్యాహ్నం వారి పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేసిన వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ శాసనసభ్యులుకొరముట్లశ్రీనివాసులు, అంతేకాకుండా ఈ కార్యక్రమంలో జిల్లాయువజనవిభాగంఅధ్యక్షుడు వెలగచర్ల శివారెడ్డి,సర్పంచ్ గౌరీశంకర్ రాజు,ఎంపీటీసీ బండారు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# బాకరాపేటలో కన్నుల పండగగా గొబ్బెమ్మ వేడుకలు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో కనుమ పండగ పురస్కరించుకొని భాకరాపేట గ్రామంలో గొబ్బెమ్మ వేడుకలు జరిగాయి సంక్రాంతి పండగ చివరి రోజు బుధవారం రాత్రి గొబ్బెమ్మ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు పసుపు, కుంకుమ, పుష్పాలతో, గొబ్బెమ్మ ప్రతిమ తయారుచేసి మహిళలు పాటలు పాడుకుంటూ గొబ్బియాలు తట్టుతూ డప్పు వాయిద్యాలు , మహిళలు కోలాటం ఆడుతూ గొబ్బెమ్మ తల్లిని నిమజ్జనానికి తరలించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు పిల్లలు, యూత్ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు

# గ్రామజ్యోతి సొసైటీ ఆధ్వర్యంలో సంక్రాంతి కల్చరల్ డే




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** నెహ్రూ యువకేంద్ర జిల్లా కో–ఆర్డినేటర్ మణికంఠ ఆదేశాల మేరకు గ్రామజ్యోతి సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ యువజన ఉత్సవ వారోత్సవాల్లో భాగంగా చైతన్య సర్వీస్ సొసైటీ నందు సంక్రాంతి కల్చరల్ డేని నిర్వహించారు.ఇందులో భాగంగా గురువారం యువతీ యువతకు భారతదేశ సాంప్రదాయాలు సంస్కృతుల ఔన్నత్యాన్ని చాటి చెబుతూ ముగ్గుల పోటీని నిర్వహించడం జరిగింది.పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు.ఆడపిల్లలకు గాజులు,మెహందీ బాక్సులు,చాక్లెట్లు పంచి పెట్టడం జరిగింది.పిల్లలు చాలా ఉత్సాహంగా ముగ్గులు వేశారు.ఈ కార్యక్రమానికి హనీ ఫ్రెండ్స్ గ్రూప్ నుంచి మంగమ్మ,పద్మ,గ్రామజ్యోతి సొసైటీ సిబ్బంది చైతన్య సర్వీస్ సొసైటీ కవితా రాణి,గిరిజమ్మాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామజ్యోతి సొసైటీ సుభద్ర మాట్లాడుతూ సంక్రాతి కల్చరల్ డేలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.వారసత్వ సాంప్రదాయాలను సంస్కృతిని భావితరాలకు అందించే ఉద్దేశమే కార్యక్రమ లక్ష్యమన్నారు.

# అన్నిదానాల్లో అన్న దానం మిన్న

– దాతల సహకారంతో లయన్స్ క్లబ్ సేవలు విస్తృతం చేస్తాము

– జోన్ చైర్మన్ లయన్ మహమ్మద్



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో పెరుమాళ్ళ రూపశ్రీ పుట్టిన రోజు సందర్భంగా తండ్రి పెరుమాళ్ళ వెంకటరమణ ఆర్థిక సహాయంతో గురువారం నాడు మదనపల్లి రోడ్డు మార్గాన గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి తెలిపారు. అనంతరం దాత పెరుమాళ్ళ వెంకటరమణ మాట్లాడుతూ ఈ రోజు నా కుమార్తె పెరుమాళ్ళ రూపశ్రీ పుట్టిన రోజు సందర్భంగా నా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ రోజు మదనపల్లి రోడ్డు మార్గాన గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ ఛైర్మన్ లయన్ షేక్ మహమ్మద్,భాను ప్రకాష్ , పాల్గొన్నారు


# రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికైన విద్యార్థులకు సన్మానం

– హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్ధిఖ్ వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని స్థానిక హెల్పింగ్ మైండ్స్ కార్యాలయంలో అండర్ –14 క్రికెట్ జట్టుకు ఎంపికైన క్రికెట్ ఆటగాళ్లు హితేష్,తేజేశ్ లను దుశ్శాలువా కప్పి,మెడల్స్ వేసి,పూల మొక్కలతోపాటు లెదర్ బాల్స్ బహుకరించిన హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి క్రికెట్ అకాడమీ నుండి అండర్ –14 రాష్ట్ర క్రికెట్ జట్టుకు మదనపల్లి క్రీడాకారులు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.క్రికెట్ నందు యువకులు రాణించడంతో మదనపల్లి పేరు రాష్ట్రవ్యాప్తంగా మార్మోగుతుందని అభినందించారు.రాష్ట్ర అండర్ –14 క్రికెట్ జట్టుకు ఎన్నికైన క్రీడాకారులు భవిష్యత్తులో జాతీయ జట్టుకు ఆడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపికయినటువంటి ప్లేయర్స్ జనవరి 27 నుండి పాండిచ్చేరిలో జరిగే సౌత్ ఇండియా అంతర్ రాష్ట్ర టోర్నిలో పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కిరణ్,చరణ్,జతిన్,హర్ష పాల్గొన్నారు.

# 1.5 కోట్ల వ్యయంతో 16 సీసీ రోడ్ల నిర్మాణాలకు భూమిపూజ





– హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి గ్రామీణ మండలం కురవంక,కోళ్లబైలు -1,కోళ్లబైలు -2 పంచాయతీలో 1.5 కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్లు నిర్మాణాలకి భూమి పూజను ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేతుల మీదుగా గురువారం నిర్వహించారు.స్థానిక నేతలు బెల్లె రెడ్డి ప్రసాద్,వినోద్ కుమార్,రాజు నాయుడు,రాటకొండ శ్రీనివాస నాయుడు ఆధ్వర్యంలో 16 సీసీ రోడ్లకు భూమి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,గతంలో రెండు పర్యాయములు వైసీపీ ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.పెద్దలు చంద్ర బాబు నాయుడు 5 నెలల పాలనలోని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో గ్రామీణ ప్రాంతాలలో వేలాది కిలోమీటర్లు సిసి రోడ్లు నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుందన్నారు.వైసిపి నాయకులు గత ఐదేళ్లు దోచుకున్నారే కానీ ప్రజలకు ఏమి చేసింది లేదని విమర్శించారు.మరి నేడు అధిక నిధులతో మదనపల్లి పరిసర ప్రాంత పంచాయతీలోని సైతం అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాజ్ మసూర్,మున్సిపల్ కమిషనర్ ప్రమీల,తెలుగుదేశం నాయకులు మార్పురీ గాంధీయర్రబల్లి వెంకటరమణారెడ్డి,బొమ్మిశెట్టి పురుషోత్తం, మార్పురి రమేష్,జెసిబి మధుసూదన్ రెడ్డి, జండా సురేష్,బైగారి భారతి నాయుడు, ఎంపీటీసీ బెల్లే హారతి,రెడ్డి రాయల్,చలపతి,జెసిబి వేణు,జెవి రమణ,రాయచోటిశశికుమార్ఆర్.ఆర్.వీధి బాబా, మల్లికార్జున నాయుడు, మోహన్ రెడ్డి, సుధాకర్ బాబు కాలనీ,కోన భాస్కర్,అంజి,డాన్స్ రెడ్డెప్ప,పెద్ద సంఖ్యలోతెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్వం కళాశాలలో అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషనుపై అవగాహన సదస్సు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషనుపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేచిన డాక్టర్ ఆర్. మునివెంకటరెడ్డి అసోసియేట్ ప్రొఫెసర్,డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్, సెంట్రల్ యూనివర్సిటీ సాగర్,మధ్యప్రదేశ్ మ్సట్లాడుతూ అవుట్ కం వేస్ట్ ఎడ్యుకేషన్ భోదనా పద్ధతులలో సివో పివో,సీఈవో,పిఇఓ టెక్నిక్స్, ప్రశ్నాపత్రాలు తయారీ వాటి ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయులు పూర్తిగా తెలుసుకోవాలని వివరించారు.క్లాస్ రూంలో విద్యార్థుల నాలెడ్జిని మెరుగుపర్చడానికి అవుట్ కం బేస్ ఎడ్యుకేషన్ ఎంతగానో ఉపయిగపడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎం.ప్రభాకర రెడ్డి,ప్రిన్సిపాల్, ఢీన్స్,హెచ్.ఓడీలు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సుకై పరితపించే నాయకుడు రాటకొండ బాబురెడ్డి

– టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ వెల్లడి





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** నిరంతరం ప్రజాశ్రేయస్సుకై పరితపించే నాయకుడు రాటకొండ బాబురెడ్డి అని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం టిడిపి నాయకులు, కార్యకర్తల సమక్షంలో రాటకొండ బాబురెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ టిడిపి అధికారంలోఉన్నా,లేకున్నాప్రజాసమస్యల పరిష్కారం కొరకు బాబురెడ్డి ఎల్లప్పుడూ ముందుంటారన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఏ కార్యక్ర మం నిర్వహించిన హాజరై వారితో మమేక మవు తుంటా రని కొనియాడారు. మదనపల్లి నియోజక వర్గం తెలుగు దేశం పార్టీలో రాటకొండ కుటుం బానిది ప్రత్యేక స్థానమనివెల్లడించారు. అందరినీ చిరునవ్వుతో పలకరించే మనస్తత్వం, కార్యకర్తలను ఆపదలో ఆదునుకునే నైజం బాబు రెడ్డి సొంత మన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు, మంత్రి నారా లోకేష్ వద్ద ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.నిరంతరం ప్రజల మంచి కోరే బాబు రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.కంచర్ల శ్రీనివా సులు నాయుడు,నారా లోకేష్ యువసేన వ్యవస్థా పకులు కంచర్ల చింటూ,రాటకొండ విష్ణువర్ధన్ రెడ్డి, రాటకొండహర్షవర్ధన్‌రెడ్డి,సిద్ధారెడ్డి, రాచవేటి వారి పల్లి గ్రామ సర్పంచ్ మధు,మాజీ సింగల్ విండో ఛైర్మన్ విశ్వనాథ్ రెడ్డి,జగదీష్, విద్యాసాగర్ తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు

# ముఖ్యమంత్రిని కలిసిన టిడిపి నాయకులు పంత గాని



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను నారావారిపల్లెలో రైల్వే కోడూరు టిడిపి యువ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు కలుసుకున్నట్లు పంతగాని నరసింహ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నారావారి పల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో ఆయన ముఖ్యమంత్రి కి నూతనసంవత్సర,సంక్రాంతిశుభాకాంక్షలుతెలియజేసిరాష్ట్రంలో సుభిక్ష పాలన చేపట్టిన సందర్భంలో ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినట్లుఆయనతెలిపారు.అనంతరంరైల్వేకోడూరునియోజకవర్గ రాజకీయాలపైచర్చించినట్లుకొంతమంది నాయకులు, కార్యకర్తలు తెలిపారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రపంచ స్థాయిరాజకీయ నాయకుడు



– టిడిపి సీనియర్ నేత షేక్ షఫీ ఉల్లా

**పీలేరు మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచస్థాయి రాజకీయ నాయకుడని గతంలో ఆయన 14 సంవత్సరాల పాటు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉంటూ అభివృద్ధి పనులతో పాటు ఎన్నో పరిశ్రమలను ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్యను తీర్చారని పీలేరు నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకుడు పారిశ్రామికవేత్త అన్నదాత షేక్ షఫీ ఉల్లా గురువారం తెలిపారు. గతంలో ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అమెరికా అధ్యక్షున్ని హైదరాబాదుకు రప్పించారని 1952 నుండి 1999 వరకు ఉన్న ముఖ్య మంత్రులు ఎవరు ఆ పని చేయలేదని విదేశాలకు వెళ్లి పారిశ్రామికవేతలను ఆహ్వానించలేదని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు ఉమ్మడి రాష్ట్రం ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 20 20 విజన్ పేరు పెట్టి పరిశ్రమలతో పాటు ఐటీ హబ్ లను అభివృద్ధి చేశారని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారాన్ని నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పీలేరు నియోజకవర్గంలోని కలికిరి మండలాన్ని మాత్రం అభివృద్ధి చేసుకున్నారని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు కుప్పం నియోజక వర్గం నుండి ఏడుసార్లు గెలుపొందారనిరాష్ట్రంలోఏడుసార్లు శాసనసభ్యునిగా ఉన్నవారు ఎవరు లేరని గత పది సంవత్సరాల పాలనలో చంద్రబాబు నాయుడు ఎన్నో ఆటుపోటులనుఎదుర్కొని13/5/2024 ఎన్నికలలో బిజెపి జనసేనతో చేతులు కలిపి 25 ఎంపీ సీట్లకు గాను 21 ఎంపీ సీట్లు గెలుపొందారు. 175 ఎమ్మెల్యే సీట్లకు గాను 164 సీట్లు సాధించుకొని ఆరు నెలలలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ద్వారా లక్షల కోట్ల రూపాయలను మంజూరు చేయించుకుని అభివృద్ధి పనులు చేస్తున్న ఘనత ఒక చంద్రబాబు నాయుడుకే దక్కిందని షేక్ షఫీ వల్ల తెలిపారు.

# నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన పీలేరు తహశీల్దార్ ఎం భీమేశ్వరరావు

**పీలేరు మేజర్‌న్యూస్ :** నేటి దినపత్రిక సూర్య అనతి కాలంలోనే ఉమ్మడి రాష్ట్రాలలో 13 ఎడిషన్ లతోపాటు చెన్నై బెంగళూరు ముంబాయి న్యూఢిల్లీలలో ఎడిషన్లు ప్రారంభించి ఉదయమే సూర్యకిరణాలు వలే పాఠకులకు అందజేస్తున్న ఈ దినపత్రిక భవిష్యత్తులో మరెన్నో ఎడిషన్లు ప్రారంభించాలని అన్నమయ్య జిల్లా పీలేరు తాసిల్దార్ ఏం భీమేశ్వరరావు తెలిపారు.గురువారంఆయనతనకార్యాలయంలోఈపత్రికను ఆవిష్కరించారు.కార్యక్రమంలోడిప్యూటీతహశీల్దార్‌లుజి రెడ్డప్ప రెడ్డి ,ఈ చంద్రశేఖర్ , సుబ్రహ్మణ్యం, మండల సర్వేయర్ కిరణ్మయి సూర్య దినపత్రిక పీలేరు ఇంచార్జ్ ఇబ్రహీం కేవీ పల్లి రిపోర్టర్ హాఫీజుల్లా తదితరులు పాల్గొన్నారు.




# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి



– సంబేపల్లి ఎస్సై భక్తవత్సలం

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరూ శారీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని సంబేపల్లి ఎస్సై భక్తవత్సలం అన్నారు గురువారం సంబేపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల తెలుగుదేశం నాయకుడుమాజీ సర్పంచ్ నాగేశ్వర్ నాయుడు టోర్నమెంట్ దాత యువ నాయకుడు మట్లి వేణుగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాముడన్న క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న జట్లకు ఎస్సై భక్తవత్సలం ఎన్నారై శశిభూషణ రాజు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు ఓడినవారు నిరుత్సాహంగా చందకుండా రాబోయే ఆటలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు బాల 11 దేవపట్ల టీం 234 పరుగులు చేయగా రన్నర్ అప్ సంబేపల్లి టీం 73పరుగుల తేడా తో ఓటమి పాలయ్యారు బాలా 11 దేవపట్ల టీంకు 13 వేల రూపాయలును సంబేపల్లి రన్నర్స్‌కు బహు మతిగా 7000 రూపాయలును అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ చౌదయ్య కు రూ,1016 మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సీరియస్ గౌరీ గణేష్ కు. రూ 1016 అందజేశారు ఈ కార్యక్రమంలో పోలు శ్రీరాములు నాయుడు, గణేష్ నాయుడు రఘురాం నాయుడు మల్లికార్జున వెంకీ వెంకటాద్రి ప్రతాప్ సెక్ సానవుల్ల హేమంత్ నాగరాజు పాల్గొన్నారు



# వైభవంగా శివపార్వతుల గ్రామోత్సవం




కమలాపురం, మేజర్‌న్యూస్ : భక్తిశ్రద్ధలతో వైభవంగా శ్రీ శివ పార్వతుల వేణుగోపాలస్వామి గ్రామస్థవాని చదిపి రాళ్ల గ్రామంలో వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి సంబరాలు భాగంగా మూడవ రోజు కనుమ సందర్భంగా చదిపి రాళ్లలో ప్రతి సంవత్సరం ఈ గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. చిన్న పెద్ద తేడా లేకుండా చిందులు తొక్కుతూ మై మరిచిపోతారు. అదేవిధంగా సాయంత్రం గ్రామ పొలిమేరలో కుందేలు పార్వేట ఉల్లాసంగా నిర్వహించారు కుందేలును పట్టుకునేందుకు యువత పోటీపడ్డారు మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ ముగ్గుల పోటీలలో పురుషులు కూడా పాల్గొనడం విశేషం అనంతరం స్వామివారికి కాయ కర్పూరం సమర్పించి గ్రామోత్సవాన్ని నిర్వహించారు అదేవిధంగా కమలాపురం పాగేరు వంక వద్ద సంక్రాంతి సంబరాలను గ్రామ పెద్దల సహకారంతో ఘనంగా నిర్వహించారు ఇక్కడ మహిళలకు ముగ్గుల పోటీలు యువతకు కబడ్డీ పోటీ మహిళలకు తాడాట కుర్చీలాట నిర్వహించారు అందులో విజేతలైన వారికి బహుమతులు ప్రధానం చేశారు.

**అన్నదాతల కష్టానికి తగిన ప్రతిఫలం కనుమ**

**- ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి**

అన్నదాతల కష్టానికి తగిన ప్రతిఫలమే కనుమ అని ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు.కమలాపురం పాగేరు వంక వద్ద నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రమకోర్చిన పశువులకు అందించే గౌరవం కనుమ అందరం కలిసి కష్టసుఖాలు పంచుకునే పర్వదినమని ఏడాదంతా తన కష్టంలో పాలు పంచుకునే పశువులను పూజించే పండుగ కనుమ తెలుగువారందరకీ దక్కుతుందన్నారు. వ్యవసాయంలో తోడుగా ఉన్న పశువులకు శుభాకాంక్షలు తెలిపే పండుగగా జరుపుకుంటామన్నారు. మట్టిలో పుట్టే మేలిమి బంగారం కష్టం చేతికి అందొచ్చే తరుణం నేల తల్లి, పాడిపశువులు అందించిన వరప్రసాదం 'కనుమ'రూపంలో వడ్డించింది పరమాన్నం. ముంగిళ్లలో మెరిసే రంగు ముగ్గులు తెలుగుదనాన్ని తట్టిలేపే చిట్టితల్లులు కేరింతలు బసవన్నల ఆటపాటలతో సరదా సంక్రాంతి ఈ 'కనుమ' అని తెలిపారు. ఈ కనుమ నుంచి సకల ఐశ్వర్యాలు మీకు రావాలని కోరారు.

కనుమ పండుగ మీ జీవితంలో మరపురాని ఆనందాలను కలగజేయాలని. ఈ పండుగ మీ జీవితంలో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ మూడు రోజుల సందడి ఏడాది మొత్తం జ్ఞాపకం బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకునే సంబరం మీ అందరికీ కనుమ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు.

# సిబ్బంది సమయపాలన పాటించాలి : ఎంపీడీవో జ్యోతి



కమలాపురం మేజర్‌న్యూస్ : కమలాపురం మండల పరిధిలోని అన్ని సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఎంపీడీవో జ్యోతి తెలిపారు గురువారం మండల పరిది లోని చిన్నచెప్పలి, పెద్ద చెప్పలి సచివాలయాలను ఆమె సందర్శించారు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ సిబ్బందికి సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశములు ఇవ్వడం జరిగినదనారు ప్రభుత్వం నకు సంబంధించిన ఆస్తులు అన్ని ఆన్లైన్ లో చేయాలి అవి తెలిపామన్నారు పెండింగ్ ఉన్న పనులు కంప్లీట్ చేయమని మరియు పిఏసి ఎస్, ఈ కెవైసీ పెండింగ్ ఉన్నవి మరియు ఇంకా కొన్ని సర్వేలు పెండింగ్ ఉన్నవి త్వరగా పూర్తి చేయాలని పంచాయితీ కార్యదర్శులకు మరియు సచివాలయం సిబ్బందికి ఆదేశించడమైనదని తెలిపారు ప్రజలు వివిధ పనుల నిమిత్తం సచివాలయానికి వస్తుంటారని వారికి సరైన సమాధానం చెప్పి ఆఫీసుల చుట్టూ తిప్పకుండా పనులు చేయించి పంపించాలన్నారు కొన్ని సచివాలయాల్లో సిబ్బంది కంటే ప్రజల ముందు వచ్చి సచివాలయం వద్ద ఎదురుచూస్తున్నట్లు తెలిసిందని అలాకాకుండా సచివాలయం సిబ్బంది అందరు సమయపాలన పాటించి సచివాలయంనకు హాజరు కావాలని తెలిపానన్నారు

# మైసూర్ జాతీయ సమైక్యత శిబిరంలో వైవీయూ ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు

కడప, ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : భారతదేశం భిన్న సంస్కృతులకు నాగరికతలకు నిలయం అలాంటి సంస్కృతులను జీవన విధానాన్ని పరస్పరం గౌరవించుకోవడం ద్వారా జాతీయ సమైక్యతకు విలువ ఇచ్చినట్లు అవుతుందని మైసూర్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎంకే లోకనాథ్ అన్నారు. మైసూర్ విశ్వవిద్యాలయం జాతీయ సమీకృత శిబిరాలన ప్రతి ఏటా నిర్వహించడంతో బాగంగా జనవరి 16 నుంచి 22వ తేదీ వరకు ఏడు రోజుల శిబిరం ప్రారంభించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి హాజర్కైన ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్స్ ను ఉద్దేశించి వీసీ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ ప్రత్యేకత అన్నారు. గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ , కేరళ, కర్ణాటక, తమిళనాడు వంటి వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 150 మంది వాలంటీర్లు పాల్గొనడం వల్ల, ఒక రాష్ట్ర సంస్కృతిని ఇక మరొక రాష్ట్రానికి పరిచయం చేయటం వారి జీవన విధానాన్ని సంస్కృతిని తెలుసుకోవడం ఎంతో అవసరమని సూచించారు. ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్స్ ఇలాంటి జాతీయ శిబిరాలలో పాల్గొనడం వల్ల వారిలో సమాజం పట్ల గౌరవం, బాధ్యత పెరుగుతుందని, ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు కీలక భూమిక పోషించాలని సూచించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం బి సురేష్ మాట్లాడుతూ ఇక్కడ శిక్షణ పొందుతున్న ప్రతి వాలంటీర్ ఆయా రాష్ట్రాలలో ఉత్తమ సేవల ద్వారా గుర్తింపు పొంది రాష్ట్ర, జాతీయ స్థాయిలో బెస్ట్ ఎన్ ఎస్ ఎస్ అవార్డులను పొందాలని ఆకాంక్షిటచారు.





విద్యార్థి దశ నుంచే సేవాభావం, భిన్న సంస్కృతులను జీవన విధానాలను తెలుసుకొని జాతీయ సమగ్రతకు తోడ్పడటం ప్రతి భారతీయుడు గర్వించదగ్గ అంశమని తెలిపారు. యోగి వేమన విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల నుంచి ఐదు మంది మహిళ వాలంటీర్లు ఐదుగురు పురుష వాలంటీర్లు తో కలిసి కంటిన్జెంట్ లీడర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైదుకూరు ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డి, యోగి వేమన విశ్వవిద్యాలయ ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్ వెంకట్రామిరెడ్డికి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు స్పందిస్తూ ఈ శిబిరానికి ఎంపిక చేసి తమలోని నైపుణ్య అభివృద్ధికి జాతీయ సమైక్యత అభివృద్ధికి అవకాశం కల్పించిన వైవీయూ సమన్వయకర్త డా.ఎన్వీరామిరెడ్డికి, విశ్వవిద్యాలయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జంప్ రోప్‌లో రాణించిన రామిరెడ్డి ప్రసన్న



వేంపల్లె, మేజర్‌న్యూస్: మండలంలోని ముత్తుకూరు గ్రామం లోని రైతు కుటుంబానికి చెందిన రామిరెడ్డి ప్రసన్న జంప్ రోప్‌లో ప్రతిభ చూపి అందరి ప్రశంసలు పొందింది. ముత్తుకూరు గ్రామానికి చెందిన రామిరెడ్డి చంద్రఓబుల్ రెడ్డి, రామలక్ష్మమ్మల కుమార్తె రామిరెడ్డి ప్రసన్న విద్యార్థి దశ నుండి క్రీడాల పట్ల ఆసక్తిని కనపరిచేది. ప్రసన్న క్రీడా ప్రతిభను గుర్తించిన సింహాద్రిపురం మండలం కస్తూరిబా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థి ప్రసన్నను ప్రోత్సాహించి క్రీడాల్లో ప్రతిభ చూపే విధంగా తీర్చిదిద్దారు. అప్పటి నుంచి జంప్ రోప్‌లో రాణిస్తూ జిల్లా స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు గుర్తింపు పొందింది. పలు సార్లు జరిగిన పోటి ల్లో విజయం సాధిస్తూ వస్తున్నది. కాని విద్యార్థి ప్రసన్నకు ప్రోత్సాహం లేక పోవడంతో పాటు ఆర్థికంగా వెనుకబడి ఉండడంతో ఈమె మరింత క్రీడల్లో రాణించేందుకు ఇబ్బందికరంగా మారింది. ఆర్థికంగా ప్రోత్సహిస్తే ప్రసన్న మరిన్ని దేశానికి బహుమతులు తెచ్చే అవకాశం ఉంది. పేద రైతు కుటుంబం కావడంతోనే ప్రోత్సాహం చాలా తక్కువగా ఉందని ఎవరైనా దాతలు.. ఈమెను ప్రోత్సహిస్తే జిల్లాకు రాష్ట్రానికి, దేశానికి కూడా మంచి పేరు తెస్తుందని పలువురు క్రీడాకారులు అంటున్నారు. ఇటీవల నేపాల్ లో జరి గిన ప్రపంచ స్థాయి ఆట గాలతో పోటీపడి తన సత్తా చాటి మొదటి స్థానం లో గోల్డ్ మెడల్ సాధించింది. ఈమె మరింత రాణించాలంటే ఆర్థికపరమైన ప్రోత్సాహం కల్పించాలని దాతలు ఎవరైనా ఇలాంటి క్రీడాకారుల పట్ల వారికి చేయూత కల్పించాలని కోరుతున్నారు.

# కోగటం రామసుబ్బమ్మ నేత్రదానం



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం, నల్లపురెడ్డి గ్రామానికి చెందిన కోగటం రామసుబ్బమ్మ (57 సంవత్సరాలు) మరణించడంతో ఆమె మేనల్లుడు చంద్రమోహన్ రెడ్డి, కూతురు రామతులసి మనవళ్ళు ప్రేమ్ చరణ్‌రెడ్డి, ప్రణిత్ కుమార్ రెడ్డిలు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకి సమాచారం ఇవ్వడంతో చేయూత స్వచ్చంద సంస్థ అధ్యక్షులు డిష్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి నివాసం వద్దకు వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ బంధువులు లేదా సన్నిహితులు మరణించిన 9966609364 లేదా 70932 04537 లకు సమాచారం ఇచ్చినట్లు అయితే మనిషి మర ణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వం తో బాధపడుతున్న ఇద్దరు అంధులకు చూపు ఇవ్వడం జరుగుతుంది అని కావున ప్రతి కుటుంబం నేత్ర దానం అనే ఈ బృహత్కార్యాన్ని కుటుంబ సంప్రదాయంగా అలవరచుకుని అందరహిత సమాజం కోసం పాటు పడవలసిన ఎంతైనా ఉందన్నారు. ఈ సం దర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# కొట్టే రెడ్డప్ప రెడ్డికి శ్రద్ధాంజలి ఘటించిన తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: వేంపల్లి నారాయణ విద్యాసంస్థల కరస్పాం డెంట్ కొట్టే నారాయణరెడ్డి తండ్రి కొట్టే నడిపి రెడ్డేప్ప రెడ్డి గురువారం స్వర్గస్తుల య్యారు ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఎం తులసి రెడ్డి ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు ఆ పరమే శ్వరుడు ప్రశాంతిని ప్రసాదించాలని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాప సానుభూతిని తెలియజేశారు. అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రమణ తదితరులు రెడేప్ప రెడ్డి భౌతిక కాయం వద్ద నివాళులర్పించారు.

## రితేష్‌రెడ్డి ఆధ్వర్యంలో శాశ్వత సభ్యత్వం తీసుకున్న బుసిరెడ్డి వెంకటరామిరెడ్డి



కాశినాయన, మేజర్‌న్యూస్ : కాశినాయన మండలం రంపాడు పంచాయితీ తెలుగుదేశం పార్టీ మండలయువ నాయకులు బుసిరెడ్డి వెంకట్రామిరెడ్డి తెలుగుదేశం పార్టీకి లక్ష రూపాయలు చెల్లించి బద్వేలు టిడిపి సమన్వకర్త రితీష్ రెడ్డి చేతుల మీదుగా శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రాజారెడ్డి రామసుబ్బారెడ్డి, మల్లికార్జునరెడ్డి, విజయ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## అఖిల భారత రజక సంఘం కడప జిల్లా అధ్యక్షుడుగా చైతన్యకుమార్



వేంపల్లె, మేజర్‌న్యూస్: అఖిల భారత రజక సంఘం కడప జిల్లా అధ్యక్షుడుగా కొండూరు చైతన్య కుమార్ నియమితులైనట్లు (ఏబిఆర్‌ఎస్) జాతీయ కార్యాలయం ఒక ప్రకటన చేసింది. ఈ సందర్భంగా చైతన్య కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడుగా నన్ను నియమించిన జాతీయ అధ్యక్షుడు మొగ్గ అనిల్ కుమార్ రజక కి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో రజకులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడతానని చైతన్య కుమార్ తెలిపారు.

## కోడిపందేల స్థావరాలపై దాడులు చేసిన ఎస్ఐ మధుసూదన్ రావు



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని అంబ కపల్లి నూతికోన ఘాటు వద్ద లిం గాల ఎస్ఐ మధుసూదన్ రావు వారి సిబ్బంది కలిసి కోడి పందేలు ఆడుతున్న స్థావరాలపై దాడులు నిర్వహించి 8 మంది పట్టుకున్నట్టు, వారి వద్ద నుండి 9 కోళ్లు, 8730 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్టు వీరు నలిపి రెడ్డి పల్లె గ్రామస్తులు కొంతమంది పులివెందుల వాసులు కొంతమంది వీరిపై కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. అలాగే లింగాల మండలంలో ఎక్కడైనా కోడి పందాలు ఆడిన, డ్రింకింగ్ డ్రై వింగ్ చేసిన, జూదమాడిన, ఏ గ్రామంలో అయినా బెల్ట్ షాపులు పెట్టి మద్యం అమ్ముతున్న ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు.

## షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు అన్నదానం

పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పార్నపల్లి రోడ్డు నందు కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు . అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కలు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ముఖద్వారాన్ని ప్రారంభించిన రితేష్ రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని బలిజ కోటకు వెళ్లే ప్రధాన రహదారిలో పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ తన సొంత నిధులు దాదాపు 12 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన బలిజ కోట శ్రీ వీరాంజనేయ స్వామి ముఖద్వారాన్ని బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త రితేష్ రెడ్డి గురువారం ప్రారంభించడం జరిగింది. అనంతరం రితేష్ రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు అక్కడనుండి నడుచుకుంటూ వెళ్లి బలిజ కోటలో నున్న పురాతన శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించి ఆలయంలో తీర్థ ప్రసాదములు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామసుబ్బారావు, బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చేన్న రాయుడు, లేత్ మిషన్ షరీఫ్, కొండ కృష్ణారెడ్డి, బిజ్జ భాష, భైరవ ప్రసాద్, సాధన కారి రంతు, ఇమామ్ హుస్సేన్, కృష్ణారెడ్డి, సెట్టెం ప్రతాప్, అతికారిరాజా, జనసేన నాయకులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ భద్రత వారోత్సవాల పోస్టర్లు విడుదల




పులివెందుల, మేజర్‌న్యూస్ : 36వ జాతీయ భద్రత వారోత్సవాల సందర్భంగా పులివెందుల డిఎస్పి మురళి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ లు పులివెందుల డిఎస్పి కార్యాలయంలో పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా పోస్టర్ విడుదల చేస్తూ భద్రత నియమాల గురించి సూచనలు సలహాలు అందిస్తూ సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపరాదని టూ వీలర్ వ్యక్తులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ డ్రైవర్లు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలను అరికట్టవచ్చునని సూచిస్తూ భద్రత వారోత్సవాల పోస్టర్లను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో పులివెందుల అర్బన్ సీఐ నరసింహులు ట్రాఫిక్ సిఐ హాజ్ హెూలీ మోటార్ వెహికల్ సిబ్బంది రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో 22 మందికి పెన్షన్ దారులకు వైద్య పరీక్షలు



కలసపాడు, మేజర్‌న్యూస్: శుక్రవారం కలసపాడు మండలంలో సామాజిక తనిఖీ నిమిత్తం పక్షవాతం నడవలేని మంచానికి పరిమితమైన మొదలైన 22 మందికి నేడు వైద్య పరీక్షల నిమిత్తం డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మండలానికి విచ్చేయుచున్నారని ఎంపీడీవో మహబూబ్ బీ తెలిపారు. పింఛన్దారులు అందుబాటులో ఉండి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె ఆదేశించారు.. కావున ప్రతి ఒక్కరు తమ ఇంటి వద్ద అందుబాటులో ఉండాలని ఆమె తెలిపారు.

# 23 ఏళ్ల ఆత్మీయ కలయిక

### తీపి జ్ఞాపికలను పంచుకున్న పూర్వపు విద్యార్థులు



కలసపాడు, మేజర్‌న్యూస్ : 23ఏళ్ల స్వీట్ మెమోరీస్,చిలిపి ముచ్చట్లను జ్ఞప్తి చేసుకుని నెమరు వేసినవారి ఆనందానికి అవధులు లేని ఉత్సాహంతో ఆత్మీయకలయిక. ఆ పూర్వ విద్యార్థులను పులకరింప జేసింది కలసపాడు మండలంలోని చెన్నారెడ్డిపల్లి ఆర్సి హై స్కూల్ లో గురువారం 2001 2002 బ్యాచ్ కు చెందిన విద్యార్థి విద్యార్థు లు ఆత్మీయ కలయిక జరిగింది. ఈ సందర్భంగా చిన్నతనంలో చేసిన చిలిపి,అల్లరి,గురువులను ఆట పట్టించిన స్వీట్ మెమోరీస్‌నుగుర్తుకు తెచ్చుకుని ఆనందబాష్పాలు విడిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బాలస్వామి మరియు గురువులు జోజి రెడ్డి జయరామిరెడ్డి శివశంకర్ రెడ్డి జాకోబు రాయప్ప పౌలు గౌరీ దశరథరామిరెడ్డి తదితర టీచర్లనుపాదా భివందనం చేశారు.అనంతరం గురువులను సత్కరించి వరకు ఊరేగింపుగా తీసుకొని గురువుల ఆశీస్సులు తీసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 23 సంవత్సరముల క్రితం ఈపాఠశాలలో చదివి ఎక్కడెక్కడో ఉద్యోగం చేసి బిజిగి ఉన్నామని ఇక్కడికి వచ్చాక చిన్నతనం లో చేసినఅల్లరి, ఉపాధ్యాయుల బెత్తం దెబ్బలు గుర్తుకు వచ్చాయని, అప్పటి చిలిపి మా బిజిని దూరం చేసిందన్నారు. ఆత్మీయ సమ్మే ళనములో కలుసుకున్న పూర్వ విద్యార్థులు గత అనుభవాలను గుర్తుచేసుకొని ప్రస్తుత మిత్రులు ఏ స్థాయిలో ఉన్నారో ఒకరినొకరు తెలుసుకుని గుర్తు చేసుకుని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తర్వాత భోజన అనంతరం సన్మాన, సాంస్కృతి కార్యక్రమాలు అలరించే పాటలతో డ్యాన్సుతో హెూరెత్తించారు. మరో సారి ఆత్మీయ కలయిక జరుపుతామని పూర్వ విద్యార్థి కొండ సూర్య నారాయణ రెడ్డి తెలిపారు.

## విత్తన శుద్ధితో తెగులు నివారించవచ్చు

### ఏడిఏ నరసింహారెడ్డి




కమలాపురం, మేజర్‌న్యూస్ : విత్తన సమయంలో విత్తనాలను శుద్ధి చేసి వితుకుంటే తెగులను నివారించవచ్చునని ఏడిఏ నరసింహారెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా విత్తనాలను శుద్ధి చేసుకోవాలని విత్తన శుద్ధి చేసినప్పుడు అందులో ఉన్న కీటకాలు నశిస్తాయని దానివలన తెగులు నివారించి పంట బాగా వచ్చి మంచి ఆదాయం పొందవచ్చును అన్నారు అదేవిధంగా రైతులందరూ తప్పనిసరిగా ఈ పంట నమోదు మరియు ఫార్మర్ ఈ కేవైసీని చేసుకోవాలని తెలిపారు రైతులు జనవరి, ఫిబ్రవరి మాసాలలో నూగు, పెసర, వేరుశెనగ పంటలను విత్తుకోవడానికి అనుకూలమని తెలిపారు. నూగులో వైఎల్ఎం - 66,11,17 వంటి రకాలు విత్తుకోవచ్చు అని తెలిపారు. వేరుశనగలో టి సి జి ఎస్ 1694 (విసిష్ట), రకం ఇత్తుకోవచ్చన్నారు. అదేవిధంగా విత్తనం వేయాలనుకునే రైతులు తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నుండి విత్తనాలను పొందవచ్చని తెలియజేశారు.. పెసరలో ఎల్ జి జి 460, 407, టీఎం 96-2,, ఐపీఎం 2-14, డబ్ల్యుజిజి 42 వంటి రకాలను విత్తుకోవచ్చని తెలియజేశారు. విత్తన శుద్ధిని తప్పక పాటించాలని,, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించి అధిక దిగుబడిని సాధించవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు కే.బాబు మరియు రైతులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనలో పందెం రాయుళ్ళ పండుగగా మారిన సంక్రాంతి పండుగ

### మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: రైతులు పల్లెల్లో అల్లుల్లు, మహిళలు సంతోషంగా జరుపుకోవాల్సిన సంక్రాంతి పండుగ చంద్రబాబు పాలనలో జూదగల్లు,తాగుబోతుల పందెం రాయుళ్లు పండుగగా మారడం దురదృష్టకరమని మాజీ రాజ్యసభ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అదికార ప్రతినిధి తులసి రెడ్డి అన్నారు.గతం లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ కోడిపందేలు బరులు ఏర్పాటు చేసేవారని కానీ ఈ ఏడాది అన్ని జిల్లాల్లో దాదాపు గా అన్ని మండలాల్లో ఏర్పాటు చేశారన్నారు. బరుల వద్ద మద్యం ఏరులై పారిందన్నారు.బార్లు,బెల్టు షాపులు విచ్చలవిడిగా వెళాశయాన్నారు.కొన్ని ప్రాంతాల్లో మంగతాయి,జూదం అశ్లీల నృత్యాలు జరిగాయన్నారు.గతం లో గుడివాడ లో క్యాసినో గురించి విన్నామని కానీ ఈ దఫా అనేక చోట్ల టీడీపినాయకులు క్యాసినో ఏర్పాటు చేశారన్నారు. బరులు టిడిపి కూటమి నాయకులకు ఆదాయ వనరులుగా మారాయన్నారు.ఇదేనా చంద్రబాబు ఆశించిన స్వర్ణాంధ్ర ,వికసిత ఆంధ్ర, ఆరోగ్య, ఆనంద, సంపద ఆంధ్ర అంటే ఇలాంటవే నా అని మండిపడ్డారు.ఇప్పటికే రాష్ట్రం లో శాంతి భద్రతలు క్షమించాయని ఇలానే కొనసాగితే అరాచక ఆటవిక ఆంధ్రప్రదేశ్ అవుతుందని టీడిపి కూటమి సర్కార్‌ను ఆయన హెచ్చరించారు.

## రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ తొండూరు మండల కన్వీనర్‌గా అంకల్ రెడ్డి నియామకం




తొండూరు, మేజర్‌న్యూస్ :రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యార్రపురెడ్డి సురేంద్ర రెడ్డి ఆదేశాల తొండూరు మండల కన్వీనర్‌గా అంకిరెడ్డి అంకల్ రెడ్డిని నియమించడం జరిగింది. ఈ సంద ర్భంగా అంకిరెడ్డి అంకల్ రెడ్డి మాట్లాడుతూ నన్ను తొండూరు మండలం కన్వీనర్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను. నేను ఈ భాధ్యతను గౌరవంగా స్వీకరిస్తూ రెడ్డి కుటుంబసభ్యులకు నావంతు సహాయ సహకారాలు అందిస్తూ, సొసైటీ నియమనిబంధనలకు కట్టుబడి. రెడ్డి జాతికి రైతులకు సేవ చేస్తాను అని చెప్పడం జరిగింది. అంకిరెడ్డి అంకల్‌రెడ్డి తొండూరు మండలం కన్వీనర్‌గా నియమించినందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీలత రెడ్డి కాలవ జాతీయ కన్వీనర్ వెంగల్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి శివ నాగిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎద్దుల అర్జున్ రెడ్డి రాయలసీమ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వాటిలో భాగంగాసభ్యత్వం కొరకు 9704093708 నెం బర్తును సంప్రదించగలరు తెలియజేశారు.

## తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ శ్రేణులు



కడప, మేజర్‌న్యూస్ : తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ శ్రేణులు కలవడం జరిగింది వాటిలో భాగంగా కడపకు విచ్చేసిన తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి అమీర్ పిర్ పెద్దదర్గాని ధర్శించుకున్నా పులివెందుల నియోజకవర్గ ఇన్ చార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి, పులివెందుల మండలాధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి,నగర సినియర్ కాంగ్రెస్ నాయకులు సల్లావుద్దీన్,కమలబాషా తధితరులు కలిసి వారితో పలు విషయాలను ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ శుద్ధి నీటి పేరుతో నీటి దందా

### -ధర పెంచి సోమ్ము చేసుకొంటున్న నిర్వహకుడు -మౌనంగా ఉన్న అధికారులు




వేంపల్లె మేజర్ న్యూస్: వేంపల్లె గ్రామంలోని పేద ప్రజలందరికి మినరల్ వాటర్ ఇవ్వాలనే ఉద్దేశంతో గతంలో చంద్రబాబు పాలనలో వేంపల్లెలోని తిరుమల థియేటర్ సమీపంలో ఎన్టీఆర్ సుజల స్రవంతి పేరుతో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారభించారు. అప్పటి నుండి వైకాపా పాలన అధికారంలోకి వచ్చిన కూడ వేంపల్లె ప్రజలకు సరసమైన ధరకే శుద్ధి జల నీరు లభించేంది. అయితే ఇటివల కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తిరుమల థియేటర్ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ సుజల స్రవంతి నీటి శుద్ధి మినరల్ వాటర్ ప్లాంట్‌ను వైకాపా నేతల నుండి టిడిపి నేతలు హస్తగతం చేసుకున్నారు. అలాగే టిడిపి అధినేతలు పార్టీ కోసం పని చేసిన వ్యక్తులకు ఇవ్వాలనే ఉద్దేశంతో ఉండగా స్థానిక టిడిపి నేతల ఆదేశాల మేరకు పార్టీ కోసం సోషియల్ మీడియాలో చురుకుగా పని చేసిన వ్యక్తికి ఎన్టీఆర్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను అప్పగించారు. అయితే అ వ్యక్తి మరో వ్యక్తికి ధారాదత్తం చేశారు. అయితే అ వ్యక్తి శుద్ధి నీటి పేరుతో అధిక ధరను పెంచి నీటి దందా చేయడం జరుగుతున్నదని. వేంపల్లె గ్రామంలో ప్రయివేటు వ్యక్తులు కూడ మంచి నీటి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి వ్యాపారం చేస్తున్నారు. అయితే ప్రయివేటు నీటి శుద్ధి వ్యాపారులు ధరను పెంచి నీటిని విక్రయాలు చేస్తున్నారు. గతంలో రూ 10లకే కూల్ వాటర్ ను ఎన్టీఆర్ మినరల్ వాటర్ ప్లాంట్ లో ప్రజలకు అందేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ అధీనంలో పని చేస్తున్న ఎన్టీఆర్ సుజల స్రవంతి మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకుడు కూడ ప్రయివేటు వ్యక్తులు లాగే కూల్ వాటర్ ను రూ 15 కు పెంచి ప్రజలకు నీటి విక్రయాలు సాగిస్తున్నాడు. దీంతో ప్రజలకు భారం అవుతున్నది. ప్రజలకు శుద్ధి నీరు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి మినరల్ వాటర్ ను ప్రస్తుతం ఉన్న నిర్వాహకుడు నీటి దందాకు తెరలేపడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్లాంట్ ను వ్యాపార కేంద్రంగా మలుచుకోవడం జరిగింది. గతంలో ప్లాంట్ సమీపంలోనే గ్రామ పంచాయతీ తరుపున ప్రజలకు నీటిని అందివ్వాలని బోరు వేయడం జరిగింది. అయితే ఎన్టీఆర్ మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడంతో అ బోరు నీటిని మినరల్ వాటర్ ప్లాంట్‌కు అనుసంధానం చేయడం చేశారు. ప్రస్తుతం బోరుకు వస్తున్న కరెంటు బిల్లును కూడ పంచాయతీ అధికారులు చెల్లిస్తున్నట్లు తెలిసింది. ప్రజలకు తక్కువ ధరకు శుద్ధి నీటిని అందించాల్సిది పోయి అధిక ధరకు నీటిని విక్రయాలు చేసి తమ జేబులు నింపుకొంటున్నారు. ఎన్టీఆర్ వాటర్ ప్లాంట్ నిర్వహకుడు ఇష్టం వచ్చినట్లు బోర్డులు పెట్టి అధిక ధరలకు శుద్ధినీటిని విక్రయాలు చేస్తున్నాడు. నామమాత్రపు ధరను పెట్టి ప్రజలకు శుద్ధి నీటిని అందించాలన్న లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ సుజల స్రవంతి పేరుతో ఉచిత వాటర్ ప్లాంట్ లను ఏర్పాటు చేసింది. అయితే వేంపల్లెలో మాత్రం టిడిపి పార్టీ లక్ష్యాన్ని నీరు గార్చాతున్నారు. అటువైపు వెళుతున్న ప్రజలు, ప్రభుత్వ పాఠశాలలకు వెళ్ళే పిల్లలు వాటర్ బాటిల్లతో నీళ్ల త్రాగడానికి వచ్చినప్పుడు నిర్వాహకుడు పిల్లలను అని కూడ చూడకుండా వాటర్ బాటిళ్ళులకు కూడ డబ్బులు వసూలు చేస్తున్నాడు. నీటి వ్యాపారం చేసే ప్రయివేటు వ్యక్తులే పాదచారులు దాహం తీర్చు కొనేందుకు ప్లాంట్ వద్దకు వెళ్లితే నీటి దప్పిక తీరు తున్నారని కానీ ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాంట్ వద్దకు పాదచారులు నీటి దప్పిక తీర్చు కొనేందుకు వెళ్ళితే గ్లాస్ నీటికి కూడ డబ్బులు అడుగు తున్నట్లు ప్రజలు వాపోతున్నారు. ఉచితంగా నీళ్ల తాగడానికి ఇదేమైనా మీ సొమ్మునా, కరెంటు బిల్లు మీరు కడుతున్నారా అంటూ పిల్లలని, పెద్దలని నిర్వహకుడు కసురు కొంటున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎవరైనా ఎమైనా చెప్పితే ఈ ప్లాంట్ నేను డబ్బులు పెట్టి బిగించుకున్నాను అని గదమాయిస్తున్నట్లు ప్రజలు అంటున్నారు. ఈ వాటర్ ప్లాంట్ వద్ద గతంలో ఎంతో మంది పిల్లలు, పెద్దలు బాటిళ్ళును తీసుకెళ్లి నీటిని పట్టుకొంటున్న ఎవరూ ఏమి చెప్పడం లేదు. కాని ప్రస్తుతం ఎన్టీఆర్ వాటర్ ప్లాంట్ వద్ద అలాంటి పరిస్థితి లేదని ప్రజలు వాపోతున్నారు. ప్రస్తుతం వాటర్ ప్లాంట్ ను నడుపుతున్న వ్యక్తి వలన టిడిపి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తున్నట్లు పలువురు టిడిపి నేతలు కూడ వాపోతున్నారు. సాకులు చెప్పి నీటిని అధిక ధరలకు పెంచడం జరిగిందని అంటున్నారు. మొదట ప్లాంట్ ను అప్పగించిన వ్యక్తికి పెంచిన ధరపై అడిగితే మాటను దాట వేయడం జరుగుతున్నది. అధికారులు కూడ ధరలపై మౌనంగా ఉండడంతో నీటి వ్యాపారం జోరుగా సాగుతున్నది. ఇప్పటికైనా ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాంట్ పై టిడిపి నేతలు ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చేయడంతో పాటు నీటి ధరను తగ్గించి ప్రజలకు శుద్ధి నీటిని అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

## బకాయిలు విడుదలపై ఏన్జివోలు హర్షం

### ఏ.పి. యన్జిజివో నాయకులు




కడప సిటీ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు విడుదల చేయడం పై ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి విలేకురుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్యోగులకు సంక్రాతి శుభాకాంక్షలు తెలియ జేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, ఉపాధ్యాయలకు రావాల్సిన బాకాయులు విడుదల చేసినందుకు రాష్ట్ర ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. సంక్రాతి సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు 13000 వేల కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఏన్జిజివోలు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఏపీఏన్జిజివో అసోసియేషన, ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కేవీ శివారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. విద్యాసాగర్ ప్రభుత్వంతో చర్చించి పెండింగ్ డిమాండ్స్ డి ఏ,సరండర్ లీవ్, 12 పిఆర్‌సి, క్వాంటాం పెన్షషన్ అన్ని డిమాడ్స్ పరిస్కారం చేస్తారని ఆశిస్తున్నాము. ఉద్యోగులు ప్రజలకు ప్రభుత్వంకు వారధిగా పనిచేసి ప్రభుత్వ పథకాలు వంద శాతం ప్రజలకు చేరవేస్తున్నామని కావున ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆశా భావం వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో జిల్లా సహా అధ్యక్షులు టీ. తిమ్మారెడ్డి,బాల పుల్లయ్య, సిటీ అధ్యక్షులు కె చిన్నయ్య, కార్యదర్శి సైలేశ్వేర్ రెడ్డి, వాసన్, నాగార్జున, పద్మనాభం, కాటమయ్య పాల్గొన్నారు.

## కార్పొరేషన్ సబ్సిడీ రుణాల దరఖాస్తులో సాంకేతిక లోపం

### ఎంపీడీవో భాస్కర్ బాబు



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండల ఎంపీడీవో భాస్కర్ బాబు గురువారం పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని బిసి, ఇ.బిసి, మరియు కాపు, బలిజ, తెలగ %ఒ% ఒంటరి కులాలకు చెందిన లబ్ధిదారులకు బ్యాంక్ అనుసంధానంతో సబ్సిడీతో కూడిన రుణాలకు సంబంధించి అర్హత కలిగిన లబ్ధిదారులు ఏపీ ఓబి ఎంఎంఎస్ వెబ్సైట్ ద్వారా 08.01.2025 నుండి 16.01.2025 వరకు ఆన్ లైన్ లో అప్లై చేసుకోవాలని తెలియజేయడం జరిగిందని వెబ్ సైట్ లో కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఇంతవరకు అర్హత కలిగిన లబ్ధిదారులు వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకునేందుకు వీలు కాలేదని దరఖాస్తు చేసుకునేందుకు గడువు ముగిసిందని లబ్ధిదారులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని వెబ్ సైట్ పూర్తిగా అందుబాటులోకి వచ్చిన వెంటనే పత్రికా ప్రకటన ద్వారా తేదీలను తెలియజేస్తామని ఆయన తెలిపారు

# 18న ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

ఏ.ఎస్.ఎల్. నిర్వహణలో భాగంగా.. మైదుకూరు హెలిప్యాడ్, తదితర ప్రాంతాల్లో ఏర్పాట్ల పరిశీలన





మైదుకూరు, మేజర్‌న్యూస్ : ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం మైదుకూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లా ఇంచార్జి ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జేసీ అదితిసింగ్, ఎమ్మెల్సీ రాం గోపాల్ రెడ్డి లతో కలిసి పరిశీలించారు. ముందుగా మైదుకూరు కోర్టు సమీపంలోని హెలీప్యాడ్ తోపాటు ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అందులో భాగంగా మైదుకూరు ఆర్టీసీ బస్‌స్టేషన్ పరిసరాలు, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించి ముఖ్యమంత్రి సభ ఏర్పాటుకు అవసరమైన అనుకులతలను పరిశీలించారు. జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ అమలు తీరు పర్యవేక్షణలో భాగంగా ముఖ్యమంత్రి పర్యటించనున్న మైదుకూరు పట్టణ ప్రాంతంలోని పలు ప్రాంతాల్లో నివాసాలను, పరిశుధ్య ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీలు పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాల్లో పాల్గొనే అధికారులంతా బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పారిశుధ్య పనులు పక్కాగా వుండాలని, అలాగే త్రాగు నీటి కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కడప ఎయిర్ పోర్టు, మైదుకూరు హెలిప్యాడ్, షెడ్యూలు ప్రకారం ఏర్పాటు చేసిన కార్యక్రమాల వద్ద ప్రోటోకాల్ మేరకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు, కడప ఆర్డిఓలు చంద్ర మోహన్, జాన్ ఇర్విన్, డిపివో రాజ్యలక్ష్మి, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, మున్సిపల్, ఏపీఎంఎస్ఐడిసి, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ శాఖల ఇంజనీర్లు, రెవెన్యూ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై గ్రామ ప్రజలు ధర్నా

రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తులు



పులివెందులరూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం నల్లపురెడ్డి పల్లె గ్రామంలో గ్రామంలోని నెలకున్న సమస్యలపై గ్రామ ప్రజలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ బియ్యం కంది బేడలు ఇవ్వకుండా అమ్ముకుంటున్నారని,.. సమస్యలను పరిష్కరించాలని నడి రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తులు, ముదిగుబ్బ టు పులివెందుల వెళ్లే ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం భారీగా నిలిచిపోయిన ట్రాఫిక్, సమస్య పరిష్కారమైనంతవరకు లేచేది లేదంటూ భీష్మించి కూర్చున్న గ్రామస్తులు పరిస్థితి ఉద్రిక్తం మారడం జరిగింది. ఏది ఏమైనా సమస్యలు పరిష్కరించేంత వరకు రోడ్డుపై నుండి వెళ్లేది లేదు అంటూ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా ఈ విషయాలపై స్పందించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఎంపీడీవో ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పారిశుధ్యన్ని తొలగిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు



ఖాజీపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఖాజీపేట మైదుకూరు హైవే రోడ్డు లోని పిచ్చి మొక్కలను ప్లాస్టిక్ కవర్లను పారిశుద్ధ్యన్ని గురువారం రోజున ఖాజీపేట మండల అభివృద్ధి అధికారి దివిజ సంపతి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులతో పారిశుద్ధ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి దివిజ సంపతి మాట్లాడుతూ మైదుకూరు ఖాజీపేట హైవే రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి కంపచెట్లను పిచ్చి మొక్కలను ప్లాస్టిక్ కవర్లను తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అంతే కాకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ బాటసారులకు వాహనదారులకు ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ఈనెల 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జిల్లాలో నిర్వహించే జాతీయ రహదారి మాసోత్సవా లను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు - 2025 కార్యక్రమానికి సంబంధించిన బ్యానర్లు, బుక్‌లెట్లు మరియు బ్రోచర్లను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో నిర్వహించే జాతీయ భద్రత మాస్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ప్రజలందరికీ రహదారిపై భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రహదారులపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు మరియు డిఎంహెచ్వో కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలో అవినీతి ఆరోపణలపై విచారణ

ఆదిపత్య పోరుతో అవినీతి ఆరోపణలు

దిక్కుతోచని పరిస్థితిలో తలలు పట్టుకుంటున్న అధికారులు..



వేంపల్లె మేజర్‌న్యూస్: వేంపల్లి గ్రామపంచాయతీలో జరిగిన అవినీతి ఆరోపణలపై ఆరుగురి కమిటీ సభ్యులతో విచారణ చేపట్టారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో జమ్మలమడుగు డిఎల్‌పిఓ తిమ్మక్క ఆధ్వర్యంలో రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఓ తిమ్మక్క మాట్లాడుతూ 2023 సంవత్సరం నుంచి 2025 సంవత్సరం ప్రస్తుతం ఇప్పటి వరకు గ్రామపంచాయతీలో పంచాయతీ ఈవో వెంకటసుబ్బారెడ్డి అవినీతికి పాల్పడ్డారని టిడిపి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పంచాయతీరాజ్ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఆరోపణ నేపథ్యంలో డిపిఓ రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు ఈఓపిఆర్‌డిలు రామచంద్రారెడ్డి, షాకీర్ అలీఖాన్, శివారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు బషీర్, శ్రీనివాసులు, మాధవరెడ్డిలతో కమిటీ వేశారు. దీంతో అందుకు సంబంధించిన 15వ ఫైనాన్స్, ఇంటి పన్ను, నీటి పన్ను, జనరల్ పండ్, టాక్స్, నాన్ టాక్స్ వసూళ్ల రికార్డులను పరిశీలించడం జరిగింది. అన్ని రికార్డులను జమ్మలమడుగు డి ఎల్ పిఓ కార్యాలయానికి తీసుకెళుతున్నామని తెలిపారు. ఇంకా కొన్నింటికి సంబంధించి రికార్డులు పరిశీలించాల్సిన వలసి ఉందని తెలిపారు. త్వరలో పూర్తి రికార్డులను పరిశీలించి, విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదికలను పంపుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో వెంకటసుబ్బారెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**మండలంలో టిడిపిలో ఆదిపత్య పోరుతో అధికారులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.**

పంచాయతీ కార్యాలయంలో బీటెక్ రవి వర్గం సంబంధించి 13 మంది వ్యక్తులకు ఔట్సోర్సింగ్ పద్ధతిన ఉద్యోగాలు వేసుకోవాలని కోరి ఉన్నారు . మరో వర్గం ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తమకు సంబంధించి తొమ్మిది మంది వ్యక్తుల లిస్టు పంపారు. అందుకు ఈవో సహకరించలేదని ఈవో పై ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తెలిసింది. అయితే కలెక్టర్ అప్రూవల్ చేసినంతవరకు ఎవరిని కూడా కాంటాక్ట్ పద్ధతిన ఉద్యోగాలు వేసుకోలేని పరిస్థితి ఉందన్నారు. రెండు వర్గాలు పోటీ పడడంతో అధికారులపై ఒత్తిడి పెరుగుతోం దని. ఒక వర్గానికి చేస్తే మరో వర్గం ఇలా అవినీతి ఆరోపణలు అంటగట్టడం పరిపాటిగా మారుతోంది. దీంతో మండలంలోని అధికారులు ఏం చేయాలో తెలియక దిక్కు తోచని పరిస్థితుల్లో తలలు పట్టుకుంటున్నారు.

# మద్యం సేవించి ఆటోలు నడిపితే చర్యలు తప్పవు..!

అర్బన్ సిఐ రాజగోపాల్



బద్వేల్ మేజర్‌న్యూస్. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆటో డ్రైవర్లను గురువారము సమావేశపరిచి ఆటో డ్రైవర్లు తమ వాహనాలను మద్యం సేవించి అదేవిధంగా స్పీడుతో ప్రయాణిస్తే చర్యలు తప్పవని అర్బన్ సీఐ రాజగోపాల్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎక్కువ భాగం లైసెన్స్ లో లేని యువకులు ఆటోలను అధిక స్పీడుతో వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని అంతే కాకుండా మద్యం సేవించి విచ్చలవిడిగా ఎక్కడపడితే నిలుపుతున్నారని బద్వేల్ టౌన్ లోని ఆటోలు కలిగి ఉన్న యజమానులకు లైసెన్సులు కలిగిన వ్యక్తులకి ఆటోలను బాడుగకు ఇవ్వాలని అలా లేని పక్షంలో వారిపై చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా ప్రధాన రహదారుల వెంబడి ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా వాహనాలను కలుపుకోవాలని అలా అంతరాయం కలిగించినట్లు తమ దృష్టికి వస్తే తప్పనిసరిగా వారిపై చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు .